
జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

శనివారం 19 అక్టోబర్ 2024





# పేదలకు అందని వైద్యసేవలు

అష్టా రాజ్యంగా సమయపాలన ప్రభుత్వ ఆసుపత్రికి ఎందుకు ఈ దుస్థితి ?

అడిగే వారు లేరనా .. లేదా ఎవరు పట్టించుకోరు అన్న ధైర్యమా ?

అసలు డిప్యూటేషన్ల పై డాక్టర్లు ఎందుకు. ?

తిరుమలాయపాలెం కి పర్మినెంట్ డాక్టర్లు ఉండరా ?

10 గంటలకి వస్తారు 12 గంటలకి వెళ్ళిపోతారు. రెండు గంటలు మాత్రమే డ్యూటీ.

## రైతుల కోసం చరిత్రను తిరగ రాసిన ఎమ్మెల్యే మట్టా...

సన్నకారు 30మంది రైతులకు ఉచిత మోటార్లు పంపిణీ...

భవిష్యత్తులో నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతాను...ఎంఎల్ఏ.

**సత్తుపల్లి అక్టోబర్18 ప్రజా జ్యోతి.**

ఆమెకు రాజకీయ అనుభవం లేదు, ఒక లీడర్ కూడా కాదు,ఎక్కడో కర్నూలు జిల్లాలో పుట్టి సత్తుపల్లి మట్టాసేవా కుటుంబంలో కోడలుగా బాధ్యతలు చేపట్టిన, సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ,ప్రజల కోసం వారు ఏదో ఒకటి చేయాలనే ఉద్దేశంతో,ఎవ్వరికి రాని ఆలోచన, రైతులను ఎలా అభివృద్ధి చేయాలనే తపనతో,చరిత్రలో ఇప్పటివరకు ఎవ్వరూ ఊహించిన విధంగా, రైతులకు ఉచిత మోటార్లు అందజేసిన ఘనత వారికి దక్కిందంటే,వారే చరిత్ర తిరగ రాసిన వారు. స్వార్ధ ఉన్న రోజుల్లో,ఏ స్వార్థం లేకుండా సింగరేణి నిధులతో ఇప్పటివరకు 2004 నుంచి రైతులకు ఎక్కడ, ఏ విధంగా కూడా సహాయం చేసిన దాఖలాలు లేవు,కానీ మట్టా కుటుంబం మాత్రం అందరికంటే భిన్నంగా 30 మంది రైతులకు ఉచితంగా మోటార్లు పంపిణీ చేసిన సంఘటన మండల పరిధిలోని రుద్రాక్షపల్లి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. చిన్న,సన్న,కారు నిరుపేద రైతులు అయిన రుద్రాక్షపల్లి పంచాయతీలో గల ఎస్సీ,ఎస్టీ,బీసీ,ఓసి రైతులకు సింగరేణి నుండి ఉచితంగా విద్యుత్ మోటార్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సత్యంపేట, బాసారం,కొమ్ముగూడెం, రుద్రాక్షపల్లి,గ్రామాల్లో ఎలక్షన్ పర్యటనలో





భాగంగా ఆ గ్రామాల్లో పర్యటించినప్పుడు నిరుపేద రైతులు మాకు మోటర్లు కావాలని వారిని ఆశ్రయించగా కచ్చితంగా ఇస్తానని మాటఇచ్చిన ప్రకారం మోటార్లను అందజేశారు. ఎప్పటివో మోటర్లు సరిగా పనిచేయక, రైతుల ఇబ్బంది పడుతుంటే ఐటీడీఏ ద్వారా,సింగరేణి సంస్థకు విజ్ఞాపన అందజేయగా .రు ..75 లక్షల విలువ గల మోటార్లను రైతులకు ఉచితంగా అందజేశారు. చరిత్ర లో ఇప్పటివరకు ఎలాంటి సాహసం చేయలేదని ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం మా కుటుంబం ఎల్లప్పుడు ముందు ఉంటుందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరావు రైతును రాజు చేయడం ముందడుగులో ఉన్నారని,నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే లబ్ధి చేకూరుతుందని, 30 మంది రైతుల్లో ఆనందం చూడటంతో ఎంతో సంతోషంగా ఉందన్నారు. రైతులు ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకుండా ఇలాంటి సహాయం మాకు అందించడం, మేము గెలిపించుకున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ పుణ్యమని ఆనందం వ్యక్తం చేశారు. - మిగతా3లో

# నవంబర్ 5న ఖమ్మం లో రాష్ట్ర గిరిజన సమ్మేళనం కు తరలి రండి.

పాలేరు అక్టోబర్ 18 ప్రజాజ్యోతి : గిరిజన హక్కుల కోసం పోరాడిన గిరిజన సంఘం వ్యవస్థాపక నాయకులు గుగులోత్ ధర్మా ప్రధాన వర్ధంతి సందర్భంగా నవంబర్ 5న ఖమ్మంలో జరుగు రాష్ట్ర స్థాయి గిరిజన సమ్మేళనం ను జయప్రదం కోసం అధిక సంఖ్యలో గిరిజనులు తరలిరావాలని తెలంగాణ గిరిజన సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామావత్ శ్రీరాం నాయక్, బంజారా భవనం నిర్మాణ కమిటీ అధ్యక్షులు బానోతు రామ్మూర్తి నాయక్ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం లు పిలుపు నిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని చిన్న తండా పెద్ద తండా నడిమి తండా లో సమ్మేళనం విజయవంతం కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు, గిరిజన ఉద్యోగస్తులు యువకులు మహిళలు అందరూ పాల్గొనాలని కోరారు. ప్రచార కరపత్రాన్ని ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన హక్కుల కోసం గిరిజన సంఘ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసిన చరిత్ర ఉందని, వారు తెలిపారు, గిరిజన కోసం గుగులోత్ ధర్మా నాయకత్వం లో పాదయాత్రలు చేశారని, గిరిజనులకు విద్య వైద్యం అందుబాటులో తీసుకురావడం కోసం అనేక రూపాల్లో ప్రభుత్వాలపై ఒత్తిడి చేసి సాధించిన చరిత్ర ఉందని తెలిపారు. నవంబర్



5న జరిగే గిరిజన సమ్మేళనం లో రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిమంది పాల్గొంటున్నారని విజయవంతం కోసం అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకులు భూక్యా కృష్ణ నాయక్,ముడ్ గన్యా నాయక్, భూక్యా శ్రీనివాసరావు, డుగ్రోత్ శంకర్ నాయక్, నారాయణ రాము, రాందాస్ ,రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ బి రోడ్డెక్కిన పిచ్చి చెట్ల పోదలు



### ఆర్ అండ్ బి శాఖ ఏం చేస్తున్నట్టు.. ?

### -డంపింగ్ యార్డ్ గా మారిన ఆర్ అండ్ బి రోడ్డు.

కల్లూరు అక్టోబర్ 18(ప్రజా జ్యోతి): ఎన్ఎస్పి తిరువూరు క్రాస్ రోడ్డు లో ఆహార భద్రతా గోదాం దాటిన తరువాత నుండి రోడ్డు కి ఇరు వైపులా డంపింగ్ యార్డ్ గా మారుతున్న వైనం.చెత్త మరియు వ్యర్థలాను సెప్టిక్ వాటర్ ని సెప్టిక్ ట్యాంకర్ ద్వారా తీసుకొచ్చి మారుతీ నగర్ సమీపంలో వదులుతున్న గుర్తు తెలియని సెప్టిక్ ట్యాంకర్ వాహన దారులు.అలాగే షుగర్ ఫ్యాక్టరి దాటిన తరువాత ఆర్ అండ్ బి రోడ్డు మలుపు వద్దనుండి చిల్లంపల్లి చెరువుకు వెళ్లే నాగార్జున సాగర్ పంట కాలవ వరకు రోడ్డు ఎక్కిన పిచ్చి మొక్కలు చెట్లు ఏదైనా వాహనాలు వస్తున్నపుడు టూ వీలర్ వాహన దారులు కానీ సైకిలిస్ట్ కానీ ఆర్ అండ్ బి రోడ్డు సైడ్ దిగితే పోదల్లోకి వెళ్లి పడి ప్రమాదాలు కొని తెచ్చుకునే పరిస్థితి.పంట పొలాలలో గుర్తు తెలియని సెప్టిక్ ట్యాంకర్ ద్వారా తీసుకొని వచ్చిన సెప్టిక్ నీటిని పంట పొలాలలో వదిలి వెళుతున్న వాహన దారులు రోడ్డు పైన వెళ్లే వాళ్ళు దుర్గంధం వెద జల్లుతుంది. సెప్టిక్ నీటి వల్ల వరి పంట ఎండి పోయింది.ఇక ఆర్ అండ్ బి రోడ్డు విష్యానికి వస్తే గుంతలు తో దారుణంగా తయారు అయ్యింది వాహన దారులకు మృత్యు సెకటంగా





మారింది.ఆర్ అండ్ బి శాఖ కనీసం ప్యాచ్చి వర్క్ లు చేసి ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.అధికారులు ఏం చేస్తారో వేచి చూడాల్సిందే...

# యువకుడు బాలకృష్ణ సేవలు అభినందనీయం..





తల్లాడ, అక్టోబర్ 18 (ప్రజా ప్రతిభ ): యువకుడు అతి చిన్న వయసులోనే సేవ చేయాలని తలంపు రావటం అభినందనీయమని రంగం బంజర గ్రామ పెద్దలు అన్నారు. శుక్రవారం తల్లాడ మండలంలోని రంగంబంజర గ్రామంలో బహుజన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మోదుగు బాలకృష్ణ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు, చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాలకు దుస్తుల పంపిణీతో పాటు అనారోగ్య బారిన పడ్డ పేద కుటుంబాలకు తన వంతు సహాయ సహకారాలను అందిస్తానన్నారు. రానున్న రోజుల్లో మండలంలోని అన్ని గ్రామాల పేద కుటుంబాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మానవతా దృక్పథంతో పేదలకు ఆదుకుంటున్న బాలకృష్ణకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పగడాల లచ్చిరెడ్డి, గ్రామ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ మఠం అధ్యక్షులు కొమ్మూరి దర్గయ్య, ధర్మసోత్ దశరథ్ నాయక్, దేవరపల్లి శ్రీనివాసరావు, బొగ్గుల కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించండి.

### మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే మట్టా.



సత్తుపల్లి అక్టోబర్18 ప్రజా జ్యోతి.: సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శుక్రవారం మున్సిపల్ కార్యాల యాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మున్సిపల్ కార్యాలయంలో ఎంతమంది డ్యూటీకి వస్తున్నారు ,ఎంతమంది ఆబ్సెంట్ అయినా రు,ఏ ఏ వార్డులకు వెళ్లి విధులు నిర్వహిస్తున్నారని, రిజిస్టర్ తనిఖీ చేశారు. మున్సిపల్ సిబ్బంది ప్రజలకు అందుబాటులో వుండి, శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించి సీజనల్ వ్యాధులు పట్ల అప్రమ త్తంగా ఉండాలని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. ఆమె వెంట మున్సిపల్ కమిషనర్ రవిబాబు,కాంగ్రెస్ నాయకులు గాదె చెన్న రావు, గ్రాండ్ మౌలాలి, రఫీ, దూదిపాళ్ళ రాంబాబు, కొప్పుల నరేందర్ రెడ్డి, పద్మజ్యోతి, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి తదితరులున్నారు.

# ఆర్టీసీ డిపో చరిత్రలో రికార్డు స్థాయి ఆదాయం.



## సత్తుపల్లి డిపోలో ఒక్కరోజే రు..33,58,658.

సత్తుపల్లి అక్టోబర్18 ప్రజా జ్యోతి.: సత్తుపల్లి ఆర్టీసీ డిపోలో కనివిని ఎరుగని రీతిలోఒక్కరోజేచరిత్రలో గురువారం రికార్డ్ స్థాయిలో 33,58,658 రూపాయల ఆదాయం లభించినట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి శుక్రవారం తెలిపారు.అత్యధిక అత్యధికంగా 47788 కిలోమీటర్లు తిరిగినట్లు ఆమె వివరించారు. అదేవిధంగా దసరా సందర్భంగా సత్తుపల్లి డిపోలో ఈనెల 1వ తేదీ నుంచి 16వ తేదీ వరకు షెడ్యూల్ బస్సులు కాకుండా అదనంగా190 స్పెషల్ బస్సులు ఆపరేట్ చేయగా 80,83,781 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఆక్యుపెన్స్ రేషియో 101 ఉన్నట్లు ఆమె తెలిపారు. ఈపీకే 64.99 వచ్చినది, దసరా సందర్భంగా ఉద్యోగులు శ్రద్ధతో, ప్రయాణికుల పట్ల మర్యాద ప్రవర్తిస్తూ, ఎక్కువమంది ప్రయాణికులు ప్రయాణించే విధంగా కృషి చేయడంతోనే ఎక్కువ ఆదాయం లభించినట్లు డిపో మేనేజర్ తెలిపారు.సత్తుపల్లి డిపో చరిత్రలో గురువారం ఒక్కరోజు అత్యధిక ఆదాయం రావడం పట్ల సత్తుపల్లి డిపో ఉద్యోగులను మరియు ముఖ్యంగా డ్రైవర్ కండక్టర్లను ప్రత్యేకంగా డిపో మేనేజర్ అభినందించారు. ఇదే స్ఫూర్తితో మున్ముందు కూడా అత్యధికా ఆదాయం తేవడానికి కృషి చేయాలని డిపో మేనేజర్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# ఇస్లావత్ వారి ఆహ్వానానికి హాజరైన ఎమ్మెల్యే రాగమయి



కల్లూరు అక్టోబర్ 18(ప్రజా జ్యోతి):మండల పరిధిలోని రాళ్ళ బంజర్ గ్రామానికి చెందిన ఇస్లావత్ రాంప్రసాద్,అరుణకుమారి కుమారుడు చర్విక్ నాయక్ అన్నప్రాసన వేడుక మరియు కుమార్తె పూజా బాయిశ్రీ ఓణిల వేడుకలో ఎమ్మెల్యే రాఘమయి దయానంద్ లు పాల్గొని చిరంజీవిలను అక్షింతలతో ఆశీర్వదించి దీవించారు.ఈ కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి,మాజీ సర్పంచ్ మోహన్ నాయక్,ఏనుగు సత్యంబాబు,ఆళ్లకుంట నరసింహారావు,గుగులోత్ ప్రసాద్, చందు, కృష్ణారెడ్డి,బొల్లం రామారావు,కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు,గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు తగు సలహాలు సూచనలు చేసిన వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు.



కారేపల్లి,అక్టోబర్ 18, ప్రజా జ్యోతి:సింగరేణి మండల పరిధిలోని గేట్ రెలకాయపల్లిలో శుక్రవారం పత్తి,మిరప పంటలను శాస్త్రవేత్త ఫణిశ్రీ, వ్యవసాయ అధికారులు పరిశీలించారు.రైతులు తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులపై తగు సలహాలు సూచనలు చేశారు.పత్తిలో పచ్చ దోమ ఆశిస్తున్నట్లు గమనించి తగు సలహాలను పాటించాలని సూచించారు.పచ్చ దోమ సాధారణంగా ఎక్కువ వర్షపాతం,తక్కువ ఉష్ణోగ్రతలు,మబ్బులతో కూడుకున్న వాతావరణ పరిస్థితులలో ఈ పురుగు ఉధృతి ఎక్కువగా ఉండే అవకాశముందని అన్నారు.పిల్ల,తల్లి పురుగులు ఆకుల యొక్క అడుగు భాగానికి చేరి రసాన్ని పిలుస్తాయని,దీని వలన ఆకులు మొదట దోనెలుగా ముడుచుకొని,లేత పసుపు రంగులోకి మారి ఆ తరువాత ఆకుల అంచుల నుండి ఎర్రబడి క్రమంగా ఎండిపోతాయని,తద్వారా ఆశించిన మొక్కల యొక్క ఎదుగుదల కుంటుపడుతుందని అన్నారు.సస్యరక్షణలో భాగంగా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేదా ఫిప్రోనిల్ 2 మి.లీ. లేదా ఎసిటామిప్రిడ్ 0.2 గ్రా. లేదా ఎసిఫేట్ 1.5 గ్రా. లేదా ఫ్లోనికామిడ్ 0.3 గ్రా. లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.25 మి.లీ. లేదా డైఫెన్ థయూరాన్ 1.25 గ్రా లేదా సల్ఫాక్సాఫ్లోర్ 0.75 మి.లీ.లీటరు నీటికి కలిపి మందులను మారుస్తూ పిచికారి చేయాలన్నారు.జీవ రసాయనాలైన 5% వేప గింజల కషాయం లేదా వేప నూనె (1500 పి.పి.యమ్ ) 5 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని,మిరపలో పొగాకు లద్దె పురుగు ఆశిస్తున్నట్లు గమనించి,పొగాకు లద్దెపురుగు లార్వాలు ఆకులకు చిన్న చిన్న రంధ్రాలు చేసి ఆకులను జల్లెడగా మారుస్తాయన్నారు.కాపు దశలో మిరపకాయలను ఆశించి ముచ్చిక వద్ద రంధ్రం చేసి శరీర భాగమంత కాయలోపలికి జొప్పించి గింజలను,గుజ్జును తింటాయని,పొగాకు లద్దెపురుగు ఎదిగిన లార్వాలను విషపు ఎరను ఉపయోగించి నివారించుకోవాలన్నారు.5 కిలోల తవుడు,500 మీ.లి క్లోరిపెరిఫాస్,500 గ్రా.బెల్లం తగినంత నీటికి కలిపి చిన్నచిన్న గుళికలు తయారు చేసి పొలంలో సమానంగా చల్లాలన్నారు.ఎకరానికి 4 లింగాకర్షక బుట్టలు పెట్టుకోవాలని,నివారణకు థయోడికార్బ్ 1 గ్రా.లేదా నొవాల్యురాన్ 0.75 మి.లీ. లేదా స్పైనోశాడ్ 0.3 మి.లి లేదా ఇండాక్సకార్బ్ 0.8 మి.లి లేదా ఇమమెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రా,లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సలహాలను సూచనలను చేశారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం వైరా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.కే.రవికుమార్,వైరా డివిజన్ ఎ.డి.ఎ టీ.కరుణశ్రీ,మండల వ్యవసాయ అధికారి బి.అశోక్ కుమార్,వ్యవసాయ విస్తరణ అధికరి బి.నరేష్, స్థానిక రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# చదువుల తల్లికి పి.యస్.ఆర్.ట్రస్ట్ 25 వేల చేయూత.





## అభినందనలు తెలిపిన ఏసిపి.రఘు.

సత్తుపల్లి అక్టోబర్18 ప్రజా జ్యోతి.: సత్తుపల్లి పట్టణం లో గుడిపాడులో నివాసముంటున్న నాయకపోడు గిరిజన కుటుంబం రాజిని ప్రసాద్, నాగమణి దంపతుల కుమార్తె రాజిని శివ భార్గవి. నీట్ ప్రవేశ పరీక్షలో ప్రతిభ చూపి మెడిసిన్ సీటు పొందినా,పేదరికం కారణంగా ఫీజులు కట్టలేని స్థితిలో ఉంది. ఈ విషయం తెలుసుకున్న ఖమ్మం పట్టణానికి చెందిన పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు పరిశ పుల్లయ్య 25వేల రూపాయలను శుక్రవారం కల్లూరు ఏసిపి.రఘు చేతుల మీదుగా సత్తుపల్లిలో అందచేసారు.ఈ సందర్భంగా ఏ.సి.పి రఘు మాట్లాడుతూ తన భార్య జ్ఞాపకార్ధం ట్రస్ట్ ఏర్పాటు చేసి, ప్రతిభావంతులైన నిరుపేద కుటుంబాల విద్యార్థులకు సహాయం చేయడం చాలా గొప్పవిషయమని అన్నారు.ఈ సందర్భంగా దాత పుల్లయ్య మాట్లాడుతూ తన కుమార్తెల సహకారంతో గత రెండున్నర ఏళ్ళలో పదకొండు లక్షలు,ఇతరుల సహకారంతో రెండు లక్షలు నిరుపేద విద్యార్థులకు అందచేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా దాత పుల్లయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్.జి.పి.ఏ.టి.జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, విశ్రాంత ఉపాధ్యాయులు వాసిరెడ్డి, చెన్నారెడ్డి,పూర్ణచంద్రరావు,మధుసూదనరాజు,వెంకటేశ్వరరావు, వైద్య విద్యార్థిని శివభార్గవి,తల్లిదండ్రులు రాజిని ప్రసాద్,నాగమణి, తదితరులు పాల్గొన్నారు.వైద్య విద్యార్థికి 10వేలు ఆర్థిక సాయం.. రావి నాగేశ్వరరావు. వైద్య సీటు సంపాదించి చదువుకోటానికి ఆర్థిక స్తోమత సరిపోక పోవడం తో గిరిజన విద్యార్థి శివ భార్గవికి మండల పరిధిలోని కిస్టారం గ్రామానికి చెందిన రావి నాగేశ్వరరావు వారి కుమార్తె నవ్య శ్రీ అశోక్ దంపతులు రు..10 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా ప్రకటించారు. ఈ నగదును కిష్టారంకు చెందిన లారీ యూనియన్ అధ్యక్షులు చేతుల మీదుగా చదువుల తల్లికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉడతనేన అప్పారావు,పానేం ఈశ్వర్ తదితరులు ఉన్నారు.

# తిరుమలాయపాలెం ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు అందని వైద్య సేవలు

**అష్టా రాజ్యంగా సమయపాలన ప్రభుత్వ ఆసుపత్రికి ఎందుకు ఈ దుస్థితి ?**

**అడిగే వారు లేరనా .. లేదా ఎవరు పట్టించుకోరు అన్న ధైర్యమా ?**

**అసలు డిప్యూటేషన్ల పై డాక్టర్లు ఎందుకు. ?**

**తిరుమలాయపాలెం కి పర్మినెంట్ డాక్టర్లు ఉండరా ?**

**10 గంటలకి వస్తారు 12 గంటలకి వెళ్ళిపోతారు. రెండు గంటలు మాత్రమే డ్యూటీ.**

**ఇట్టి విషయంపై ఉన్నతాధికారులను సంప్రదించగా నిర్లక్ష్య ధోరణితో సమాధానం**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇలాకాలో అందని ద్రాక్షాలా వైద్య సేవలు**

**కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ స్పందించాలి**






తిరుమలాయపాలెం, అక్టోబర్ 18, ప్రజా జ్యోతి :తిరుమలాయపాలెం మండల పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షణ గాడి తప్పుతుంది ఎందరు వైద్యులు ఉన్నారు ఎవరు విధులు ఎప్పుడు నిర్వహిస్తున్నా వివరాలేమి రోజువారి బోర్డుపై రాయడం లో నిర్లక్ష్యం వహిస్తున్నారు, అంతేకాకుండా ఉదయం 10 గంటలకు వస్తారు 12 గంటలకు వెళ్లి పోతారు పాలేరు శాసనసభ్యులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇలాకాలో ఇలా ఉందంటే వేరే ప్రాంతాల్లో ఎలా ఉంటుందో అని ప్రజలు చెవులు కొరుక్కుంటున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువు అవటంవల్లనే ఇంత దారుణంగా వ్యవస్థ ఉంది ఆస్పత్రి ఆవరణంలో సీసీ కెమెరాలు పనిచేయవు ఎందుకు చేయవో వారికే తెలియాలి అలాగే రోగులకు మందులు లేవని బయట కొనుక్కోవాలని ఉచిత సలహా ఇస్తున్నారు, పేద కుటుంబాల ప్రజలు ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారు, అన్ని మందులు అందుబాటులో ఉన్నట్లు అధికారుల తనిఖీల్లో చెబుతున్నా.... వైద్యాధికారులు మాత్రం రోగులు వెళితే భిన్నంగా వ్యవహరిస్తున్నారు ప్రశ్నిస్తే ఎవరికి చెబుతారో చెప్పుకోండి అని మాట్లాడటం విస్మయానికి గురిచేస్తుంది

**ప్రభుత్వ డాక్టర్లు.... ప్రైవేటు దందా :** ప్రభుత్వ వైద్యులు 50 శాతం మంది ప్రస్తుతం ప్రైవేటు క్లినిక్ లో నడపడం లేదా ప్రైవేట్ ఆస్పత్రిలో గెస్ట్ వైద్యులుగా పని చేయడం జరుగుతుంది ఉదయం ఓపి తరువాత చాలామంది డాక్టర్లు ఆసుపత్రి నుంచి వెళ్ళిపోయి సొంత క్లినిక్ నడుపుతున్నారు సర్కార్ ఆస్పత్రిలకు వచ్చే పేద సామాన్య రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు జిల్లా ఉన్నత స్థాయి డాక్టర్లు కూడా సొంత ప్రవేట్ క్లినిక్ లో ఆసుపత్రిలో ఉద్యోగులుగా ఉండటం తో సర్కారు ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందటం లేదు

**అనాధికారిక డిప్యూటేషన్లే అధికం...** తిరుమలాయపాలెం లో ఇష్టాను సారంగా డిప్యూటేషన్లు పై వస్తున్నారు. ఎవరికి కూడా అధికారిక ఆర్డర్లు లేవు... అంతా పైరవీలతో ఇష్టమున్న చోట విధులు నిర్వహిస్తామని మౌఖీక ఆదేశాలతో విధులు నిర్వహిస్తున్నారు. కానీ డిప్యూటేషన్ల పై తిరుమలాయపాలెం పీహెచ్?సీల్లో, వైద్య విధాన పరిషత్ కి వస్తున్నారు, పీహెచ్?సీలో పనిచేసే కొంత మంది వ్యక్తిగత అవసరాలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. వీరి పరిస్థితి మరి దారుణంగా ఉంది ఇక్కడ కాకపోతే ఇంకోచోట చేస్తాం అని మరీ నిర్లక్ష్యంగా చెబుతారు, పీహెచ్?సీల్లో పనిచేసే స్టాఫ్? నర్సులు, ఆశావర్కర్లను వేధింపులకు గురిచేస్తున్నారు. కనీసం ఏఎన్ఎం లను మనుషుల్లాగా కూడా గుర్తించని పి హెచ్ సి వైద్యాధికారి ఏమైనా మాట్లాడితే వార్నింగ్ ఇవ్వటం జీతాలు రాకుండా చేస్తానని బెదిరించడం మీ దిక్కున చోట చెప్పుకోండి అనడం ... వింటుంటేనే ఇలాగా ఉందంటే భరించే వారి పరిస్థితి ఎలా ఉందో జిల్లా కలెక్టర్ పరిశీలించాలి.. మహిళా సిబ్బందనే గౌరవం లేకుండా దుర్భాషాలాడుతున్నారని వారు చెప్పుకుంటున్నారు వారు మాటాలను చెప్పుకోలేక మానసికంగా లోలోపన కుంగిపోతున్నారు. అంతేకాకుండా ఉన్నతాధికారులకు పిర్యాదు చేసిన ఫలితం లేదని తెలుస్తోంది. అసలు ప్రభుత్వ జీతాలతో పని చేసే వారికి ఈ డిప్యూటేషన్లేంటి రాజకీయాలతో సంబంధం ఏంటి అని మండల ప్రజలు, రోగులు మండిపడుతున్నారు. జిల్లాలోని మారుమూల ప్రాంతమైనందుకే అధికారులు విధులకు రాలేక డిప్యూటేషన్ లపై దృష్టి పెట్టి రాజకీయ నాయకులతో పైరవీలు చేసుకున్నారని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు, గత కొంతకాలం క్రితం మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మందలించిన మారని తీరు ఇకనైనా ప్రభుత్వం, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ స్పందించి మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## నేడు ఆర్.ఆర్.ఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి...



ఎంఎల్ఏ మట్టా.

సత్తుపల్లి అక్టోబర్18 ప్రజా జ్యోతి.: నేడు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో పట్టణ ,రూరల్ లో చెక్కులు పంపిణీ కార్యక్రమాన్ని ఉదయం 10:30 గంటలకు ఏర్పాటు చేసినట్లు సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శుక్రవారం జరిపారు. అంతేకాకుండా కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచాలు నియోజకవర్గంలో 100 కిట్ల పంపిణీ కార్యక్రమం జరుగును.కాబట్టి నియోజకవర్గం లో ఉన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు, అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## రైతుల కోసం చరిత్రను తిరగ రాసిన ఎమ్మెల్యే మట్టా...

-మొదటిపేజీ తరువాయి

రైతులకు వ్యవసాయం చేసుకునేందుకు మంచి మోటారు ఉంటే,వారు సంతోషంగా వ్యవసాయం చేసుకొని,కుటుంబం ఆర్థికంగా నిలబడుతుందని,ఆ ఉద్దేశంతోనే రైతులకు మోటార్లు పంపిణీ చేసినమన్నారు. ముందు ముందు కూడా నియోజకవర్గంలో సంచలమైన మార్పులు తీసుకొచ్చి,అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ ఎమ్మెల్యేగా నిరూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి పిఓ నరసింహారావు,ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు, స్పెషల్ ఆఫీసర్ సురేష్ రెడ్డి, సింగరేణి ఉద్యోగులు, కాంగ్రెస్ నాయకులు, చల్లగుండ్ల నరసింహారావు, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, కమల్ పాషా, కొప్పుల నరేందర్ రెడ్డి,గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, భరత్ కుమార్,నాగజ్యోతి, భూపతిరెడ్డి ,దామోదర్ రావు,వసంతరావు, దారావత్ రామారావు,కృష్ణ, సత్యం, చిళ్ళగోపి,భాష,హరికృష్ణ కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## చట్నీస్‌లో అంతే

## పాచిన పిండి, కుళ్లిన ఉల్లి

**హైదరాబాద్ :** పేరుకు స్టార్ హోటల్స్.. వాటిని ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీ చేస్తే కానీ, వాటి అసలు రంగు బయటపడడం లేదు. అన్నీ హోటల్స్ ఒకేలా ఉండవని అనుకున్నా, ఇటీవల ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలలో బయటపడే అక్కడి స్థితిగతులు గమనిస్తే.. ఎంచక్కా ఇంట్లో పచ్చడి మెతుకులు తిన్నా మేలే అనిపించక మానదు మనకు.ప్రస్తుత కాలంలో ఎవరి లైఫ్ చూసినా బిజీబిజీ. టైం కి ఆహారం కూడా తయారు చేసుకోలేని బిజీ లైఫ్ కొందరిది. అందుకే హోటల్స్ బాట పడుతున్నారు కొందరు. ఇదే ఆసరాగా తీసుకున్న కొన్ని హోటల్స్ నాణ్యతా ప్రమాణాలకు తిలోదకాలు ఇచ్చేస్తున్నాయి. ఇటువంటి వాటిని పూర్తి స్థాయిలో అరికట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇటీవల విస్తృత తనిఖీలు నిర్వహిస్తోంది. ఈ తనిఖీలతో కొందరు హోటల్స్, రెస్టారెంట్ యజమానులు బెంబేలెత్తి పోతున్నారు. మరికొందరు మాత్రం ఈ తనిఖీల వల్ల అంతా మేలు జరుగుతుందని తెలుపుతున్నారు.ఇటువంటి పరిస్థితుల్లో హైదరాబాద్ లోని కొండాపూర్ లో గల శరత్ సిటీ మాల్ లో గల చట్నీ టిఫిన్ సెంటర్ ను శుక్రవారం ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీ చేసినట్లు తమ ఎక్స్ ఖాతా ద్వారా ప్రకటించారు. అయితే ఈ తనిఖీలో అక్కడ ఎఫ్.ఎస్.ఎస్.ఎ.ఐ లైసెన్స్ కనిపించేవిధంగా ప్రదర్శించబడలేదన్నారు. అలాగే ముడిసరుకు నిల్వ చేసే ప్రదేశంలో అధికారులకు బొద్దింకలు కనిపించగా అవాక్కయ్యారట. అంతేకాదు రవ్వ, పిండి పదార్థాలకు నల్ల పురుగులు ఉండగా అధికారులు అసహనం వ్యక్తం చేశారు. ఇక ఉల్లిపాయలు, క్యాబేజీ చూసిన అధికారులు మరింత ఆగ్రహం వ్యక్తం చేసి, ఇటువంటి చర్యలు మరలా పునరావృతమైతే చర్యలు తప్పక తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడ చూసినా దుర్గంధం రావడంతో అధికారులు జరిమానా విధించినట్లు సమాచారం.అలాగే అల్ఫార్ టిఫిన్ సెంటర్ లో కూడా తనిఖీలు నిర్వహించిన అధికారులు.. అక్కడ కూడా నిబంధనలకు తిలోదకాలు ఇచ్చినట్లు గుర్తించి వారిని కూడా హెచ్చరించారు. ఇలా అధికారుల తనిఖీలు సాగుతున్నంత సేపు.. చుట్టు ప్రక్కల హోటల్స్ యజమానులు హోటళ్లను మూసివేయడం విశేషం. స్థానిక ప్రజలు మాత్రం తనిఖీలకు అదేశాలిచ్చిన ప్రభుత్వానికి, ఫుడ్ సేఫ్టీ అధికారులకు అభినందనలు తెలిపారు.ప్రతిరోజూ అధికారుల తనిఖీలు నిర్వహించాలని, నిబంధనలు పాటించని హోటల్స్, రెస్టారెంట్ లకు జరిమానాలతో సరిపెట్టకుండా.. సీజ్ చేయాలన్న అభిప్రాయాన్ని స్థానిక ప్రజలు వ్యక్తం చేశారు.





# పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు

**మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి**



కూసుమంచి అక్టోబర్ 18 ప్రజా జ్యోతి : కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం,ఈశ్వరామాదారం గ్రామాలలో బ్యాక్టీరియా ఎండాకు తెగులు , కంకి నల్లి ఆశించిన వరి పొలాలను మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వరిలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు ఆశిస్తున్నట్లు గమనించడం జరిగిందనీ, ఈ తెగులు ఆశించినప్పుడు ఆకుల పైన పసుపు రంగు మచ్చలు ఏర్పడి, అంచుల వెంబడి అలల మాదిరిగా ఎండిపోవడం జరుగుతుందనీ,ఈ తెగులు లక్షణాలు గమనించిన వెంటనే పైపాటుగా నత్రజని ఎరువును వేయడం తాత్కాలికంగా నిలిపివేయాలనీ సూచించారు.ఈ తెగులు పూర్తిగా నివారించడానికి ఎలాంటి మందులు లేవు అని రైతులు గమనించాలనీ, ఈ తెగులు లక్షణాలు తొలిదశలో గమనించినట్లైతే కొంతవరకు వ్యాప్తిని నివారించడానికి ప్లాంటమైసిన్ లేదా పోషమైసిన్ 0.2 గ్రా లేదా అగ్రీమైసిన్ 0.4 గ్రా లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలనీ సూచించారు.అలాగే వరి పంట పూతదశలో ఉన్నప్పుడు కాపర్ శిలీంధ్రనాశినులను పిచికారి చేయరాదనీ,ముఖ్యంగా ఈ తెగులు సమగ్ర యాజమాన్య చర్యలలో భాగంగా అఖరి దఫాగా పొటాష్ ఎరువును (15-20 కిలోలు/ ఎకరానికి) వర్షాలు తగ్గిన తర్వాత వేయాలనీ,పొలంలో పాత నీరు తీసి కొత్తనీరు పెట్టడం చేపట్టాలనీ ,ఈవిధంగా చేయడం ద్వారా ఈ తెగులును అరికట్టవచ్చు అని తెలిపారు. కంకినల్లి ఆశించినట్లైతే మొదటగా ఆకులపై నలుపు రంగు మచ్చలు ఏర్పడతాయని, ఆ తర్వాత గింజలపై నలుపు రంగు మచ్చలు ఏర్పడతాయని తెలిపారు. ఈ కంకి నల్లి ఎక్కువగా చిరు పొట్ట దశ నుండి ఈనికి దశ మధ్యలో ఆశించి నష్టం కలగ చేస్తుందని తెలిపారు. దీని నివారణకు స్పైరోమెసిఫిన్ ఒక మిల్లీలీటరు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకంగూడెం క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి సౌమ్య రైతులు పాల్గొన్నారు.

# ఏటీసీలో ప్రవేశాలకోసం దరఖాస్తులు చేసుకోవాలి



**సిద్దిపేట :** అర్హత కలిగి ఆసక్తి ఉన్న విద్యార్థులు అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ లో ఆధునాతన కోర్సులలో ప్రవేశలకోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి తెలిపారు.హైదరాబాద్ నుండి కార్మిక ఉపాధి కల్పన శిక్షణ మరియు ఫ్యాక్టరీస్ ప్రిన్సిపల్ సెక్రటరీ సంజయ్ కుమార్ ఆ శాఖ డైరెక్టర్ కృష్ణ ఆదిత్యతో కలిసి అడ్వాన్స్డ్ ట్రైనింగ్ కేంద్రాల్లో అడ్మిషన్స్ ప్రక్రియ నిర్వహణపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఐటిఐ ప్రిన్సిపాల్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి ఐడిఓసి కార్యాలయం నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పనే ధ్యేయంగా అడ్వాన్స్డ్ ట్రైనింగ్ కేంద్రాలు ద్వారా శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పనకు ఏటీసీ కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు ఉపాధి ఉన్న కోర్సులను అధ్యయనం చేసి అడ్వాన్స్డ్ కోర్సులను ప్రవేశపెట్టినట్లు ఆయన తెలిపారు. ఈ నెల 31వ తేది వరకు అడ్మిషన్లు కు గడువు పెంచినట్లు ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మొదటి ఫే?జ్ లో కుంకునూర్ పల్లి ఐటిఐ ని అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ గా మార్చి నూతనంగా మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్,ఆర్టిసన్ యుసింగ్ అడ్వాన్స్డ్ టూల్స్, బేసిక్ డిసైనర్ అండ్ వర్చ్యువల్ వెరిఫైర్ మెకానికల్, అడ్వాన్స్డ్ సిఎన్సి మేషనింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికల్ వంటి ఆరు అధునాతన కోర్స్ లను ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. యువతకు వృత్తిపరమైన అవకాశాలు పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో బహుళ సంస్థల్లో ఉపాధి కల్పనకు ప్రభుత్వం అధునాతన శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ శిక్షణ కేంద్రాలు వృత్తి శిక్షణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరిశ్రమ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడ్డాయని 10వ తరగతి ఆపై విద్యార్హతలు ఉన్న విద్యార్థులకు అడ్మిషన్లు జరుగుతున్నట్లు తెలిపారు.

ఈ కేంద్రాల్లో నిర్వహించబడే శిక్షణ కార్యక్రమాలు విద్యార్థులకు ప్రాథమిక ఆవశ్యకతల నుంచి ప్రారంభించి ప్రొఫెషనల్ స్థాయికి చేరేవిధంగా శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. దరఖాస్తు చేయుటకు చివరి తేదీ ఈ నెల 31 వరకు పొడిగించినట్లు తెలిపారు. అర్హత కలిగి ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ లో ఆధునాతన కోర్సులలో ప్రవేశలకోసం దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఏటిసి కేంద్రాల్లో అడ్మిషన్ల ప్రక్రియ పర్యవేక్షణకు డిఆర్డిఓను ప్రత్యేక నోడల్ అధికారులుగా నియమించినట్లు తెలిపారు.

జిల్లాలో నిర్దేశిత లక్ష్యం మేరకు 172 మంది విద్యార్థులను ఏటిసి కేంద్రాలలో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని కుకునూర్ పల్లి ఏటిసి ప్రిన్సిపాల్ వెంకటరమణను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఉపాధికల్పనాధికారి రాఘవేందర్, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.